కొంటె కథ

# విడాకుల కేసు

శ్రీధర

తల్లికి జబ్బుగా ఉందని తెలిసి గ్రాం వస్తే, హడావిడిగా పుట్టింటికి బయల్దేరింది కల్పన. సూట్ కేసులో బట్టలు సర్దుకుంటోంది.

''మళ్ళా ఎప్పుడు దేవిగారి రాక?'' అని అడిగాడు ఆనందరావు.

''అక్కడి పరిస్థితిని బట్టి.. వీలున్నంత త్వరగా వచ్చేస్తాను. నేను మాత్రం మిమ్మల్ని విడిచిపెట్టి ఉండగలనేమిటి?'' అని ఎదురుప్రశ్న వేసింది.

ఆనందరావు ఆమెకు దగ్గరగా వచ్చాడు. ఆమె భుజాల మీద చేతులు వేసి సూటిగా కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు. ''ఊరికే మొహమాటానికి, నన్ను మభ్యపెట్టడానికి అలా అంటున్నావేగానీ, పుట్టింటికి వెళ్ళాక నీకు నేను అసలు గుర్తుంటానా?''

''అంటే పగటిపూట అందరి మధ్యా ఉంటాను గనుక, ఏదో కాలక్షేపం అయిపోతుందిగానీ, రాత్రిళ్ళు మాత్రం ఎంతకీ నిద్రపట్టదు...'' అంది నవ్వుదాచుకుంటూ.

''ఎంచేత?'' అని ఆరా తీశాడు.

''ఎంచేతనా? ఎంచేతంటే?... రాత్రిళ్ళు నన్ను నిద్రపోనివ్వకుండా దోమలు ముసురుతుంటాయిగదా.. అందుకని'' అంది చిరుకోపంతో.

''ఆడదోమలా? మగదోమలా?'' అని మరో క్వశ్చన్ వేశాడు, భార్యను దగ్గరకు లాక్కుంటూ.

''మగదోమలే... లేకపోతే ఏమిటంటి, మీరు పక్కన లేనిదే నిద్ర పట్టదంటే, సిగ్గు లేకుండా ఎందుకూ అని అడుగుతారేం? అది కూడా చెప్పాలా?'' అంటూ గారాలు పోయింది కల్పన.

''నేను పక్కన లేనిదే.. అన్నమాట ఇప్పుడు అన్నావు గానీ, ఇందాక అన లేదు... అందుకే ఇన్ని ప్రశ్నలు వేయాల్సి వచ్చిందే భార్యమణీ...''అంటే ఆమె మొహం మీద ముద్దుల ముగ్గులు పెట్టబోతున్న సమయంలో, పానకంలో పుడకలాగా రస తరంగిణిలో అడ్డంకిలాగా— కాలింగ్ బెల్ మోగింది.

ప్రేమ రసాస్వాదనకు జరిగిన ఆటంకానికి అసహనంతో విసుక్కున్నాడు ఆనందరావు. వెళ్ళి ముందరి గది తలుపు తీశాడు. గుమ్మంలో ఎవరో స్త్రీ నిలబడి ఉంది.

''లాయరు గారున్నారా?'' అని అడిగిందామె.

''రండి...'' అన్నాడు ఆనందరావు.

ఆమె లోపలికి వచ్చింది. అతను చూపించిన కుర్చీలో కూర్చుంది. ఏం కావాలో చెప్పమన్నాడు. ఒక సలహా కోసం వచ్చానందామె. అసలు విషయం ఏమిటని అడిగాడు ఆనందరావు. ఆమె కొంచెం సందేహించింది. కానీ ఆనందరావు ఇంకోసారి అసలు విషయం చెప్పమని అడిగాక ఆమె నెమ్మదిగా చెప్పింది.

''ఇది ఆలుమగలకు సంబంధించిన విషయం.. . భర్త భార్యను దారుణంగా హింసిస్తుంటే ఆమె ఏం చేయాలి?''

''మీపేరు ఏమిటన్నారు?''

''పేరు మాత్రం శాంతి. కానీ...'' అని ఆగిపోయిందామె.

''భర్త భార్యకు పూర్తి రక్షణనివ్వాలి. అన్ని విధాలా భార్యకూడా భర్తతో సహకరించాలి. ఏవో చిన్న చిన్న గొడవలు ప్రతి ఇంట్లోనూ ఉంటూనే ఉంటాయి. అన్నిటికీ రచ్చకెక్కి గొడవ చేసుకోవటం అంత మంచిది కాదు... ఏదోవిధంగా సర్దుబాటు చేసుకోవటం బెటర్ శాంతిగారూ....'' అన్నాడు ఆనందరావు.

''అందరూ చెప్పేమాటే మీరు చెప్పారు... ఎవరినోట విన్నా ఒకటేమాట. సర్దుకుపో, సర్దుకుపో,... నేను సర్దుకుపోయేకొద్దీ ఆయనకు లోకువైపోతున్నాను. ప్రతి రాత్రీ తాగొచ్చి నన్ను కొడతాడు.. చిత్రహింసల పాలు చేస్తాడు... జీవితం ఒక నరకం అయిపోయింది.. బయటివాళ్ళకేం, ఎన్నయినా చెబుతారు. అనుభవించే వాళ్ళకు తెలుస్తుంది?'' అని కన్నీళ్లు తుడుచుకుంది శాంతి.

''నేనే కాదండీ, కోర్టులూ, శాసనాలూ, చట్టాలూ కూడా భార్యాభర్తలు సర్దుకుపోవాలనే చెబుతున్నాయి.... మన దేశంలో విడాకులు ఇవ్వటానికి బలమైన కారణం వుండాలి. అఫ్‌కోర్స్, భార్యను హింసించటం నేరమే. ఈ కారణం మీదనే విడాకులు కోరవచ్చు. కానీ మీ భర్తకు ఇంకొకసారి చెప్పి చూడండి... ఆయనలో అప్పటికీ మార్పు రాకపోతే, మీరు రండి.... తప్పకుండా కేసు ఫైలు చేద్దాం..'' అని చెప్పి పంపించాడు ఆనందరావు.

అతను కొత్తగా ప్రాక్టీసు పెట్టాడు. పోనీ కొన్నాళ్ళపాటు ఎవరి దగ్గరైనా అప్రెంటీస్ చేయమంటే అదీ వినలేదు. ఎవరి దాకావో ఎందుకు, కల్పన దగ్గర బంధువు శివరామకృష్ణయ్య లీడింగ్ లాయర్ ఉన్నాడు. ఆయన దగ్గర అయినా కొన్నాళ్ళు జూనియర్‌గా చేయమంటే, చేయనన్నాడు. బోర్డు కట్టుకుని ఈగలు తోలుకుంటున్నాడు. ఈ రోజుల్లో వీధికి పదిమంది లాయర్లు బోర్డు కట్టుకుని ఈగలు తోలుకుంటూ కూర్చున్నారు. కేసు రావటమే గగనం. వచ్చిన కేసును చెయ్యి జారవిడుచుకున్నందుకు కల్పనకు కోపం ముంచుకొచ్చింది.

శాంతిని పంపించి లోపలికి వచ్చిన ఆనందరావు మీద కల్పన ఇంత ఎత్తున ఎగిరింది.

''మీకు బొత్తిగా బతుకుతెరువు లక్షణాల్లేవు. వెతుక్కుంటూ వచ్చిన క్లయింట్‌ను వదులుకుంటారా? అసలు లాయర్ అంటే ఎలా ఉండాలి? వచ్చినవాడి అంతర్యం కనిపెట్టి, వాడికి అనుకూలంగా మాట్లాడాలి. మా శివరామకృష్ణయ్య బాబాయిని చూడండి. పక్కింటి కుక్కపిల్ల భౌమందండీ అని ఎవరైనా అంటే చాలు, అక్కడో కేసు పట్టుకుంటాడు. చెట్టంత మనిషివి నిన్ను

చూసి కుక్కలు మొరగటం ఏమిటని, ఆ పక్కింటి వాడి మీద ఏడిచేత పరువునష్టం దావా ఫైలు చేసే దాకా నిద్రపోదు. అదీ పద్ధతి. మీరిలా చేతికి చిక్కిన కేసు వదులుకుంటే ఎలాగండీ? మనం బాగుపడేదెలాగ? మనకు నోట్లోకి నాలుగు మెతుకులూ వెళ్ళేది ఎలాగ?'' అంటూ కల్పన ఆనందరావుకి గీతోపదేశం చేసింది.

''ఆలుమగల్ని విడదీయకూడదే?'' అంటూ ఆనందరావు సెంటిమెంటు పాయింటు లేవదీస్తే 'గాడిదగుడ్డు' అంటూ కల్పన కొట్టి పారేసింది.

కల్పన రైలు ఎక్కుతూ కూడా భర్తకు ఇదే నూరిపోసింది. ''ఆవిడ ఈసారి వస్తే మాత్రం వదలమోకండి... ఫీజు సంగతి కూడా పెద్దగా పట్టించుకోకండి. ముందు నాలుగయిదు కేసులు గెలిచేదాకా ఫీజు ఇంతకావాలని భీష్మించుకుని కూర్చోకూడదు. ముందు పేరు తెచ్చుకుంటే, ఆనక డబ్బు అదే వస్తుంది'' అని జీవిత సత్యాన్ని విడమర్చి చెప్పింది.

కల్పన వెళ్ళిపోయాక నాలుగురోజుల తరువాత అతను సాయంత్రం పూట టీవీలో సినిమా చూస్తుండగా ఆమె మళ్ళా వచ్చింది.

''రండండి'' అంటూ ఆమెను ఆహ్వానించాడు ఆనందరావు.

శాంతి వచ్చి అతనికి ఎదురుగా కూర్చుంది. ఆమె మొహం నిండా విచారం అలుముకుని ఉంది. కదిలిస్తే చాలు దుఃఖం పొంగి పొరలేలా ఉంది. ఆనందరావు టీవీ కట్టేశాడు.

''చెప్పండి, ఏమిటి విశేషాలు? మీ ఆయనతో మీ మనసులోని మాట చెప్పారా! హింసించేటట్లయితే కేసు పెడతానని చెప్పారా మరి?'' అని అడిగాడు.

''చెప్పాను. ఆ మాట చెప్పినందుకు ఇంకా చితకబాదాడు. గొడ్డును కొట్టినట్లు కొట్టాడు...'' అంటూ వలవల ఏడ్చేసింది.

''అతనొట్టి మూర్ఖుడిలా ఉన్నాడే.. జీవితాంతం కల్సిమెల్సి జీవించాల్సిన భార్యను కంటికి రెప్పలా కాపాడుకోవాలిగానీ, ఇలా నరకయాతనలు పెడతాడా?'' అని ఆనందరావు కూడా బాధపడ్డాడు.

''ఏమైనా సరే, ఆయనతో కాపురం చేయటం నావల్ల కాదు. అసలు నన్ను బతకనివ్వడు. చంపేసేటట్లున్నాడు. నాకు విడాకులు ఇప్పించండి'' అంది శాంతి.

''అలాగే, తప్పకుండాను... అయితే అతను మిమ్మల్ని రోజూ కొడుతుంటాడని సాక్ష్యం చెప్పేవాళ్ళు ఎవరైనా ఉన్నారా? మీ పక్క పోర్షన్‌లో ఉండే వాళ్ళుగానీ, బంధువులుగానీ...''

''మా బంధువులందరిదీ ఒకటేమాట. భర్త ఎన్ని కష్టాలు పెట్టినా సర్దుకుపోవాలిగానీ, కాపురం కాలదన్నుకోకూడదంటారు.. ఏదో ఒకరోజు ఆ మొగుడి చేతుల్లో నేను చావాల్సిందేగానీ, ఇల్లు విడిచి రాకూడదని మావాళ్ళందరి అభిప్రాయం. అందుకే ఇప్పుడు నేను వాళ్ళెవరిదగ్గరికీ వెళ్ళదల్చుకోలేదు

ఇక ఇరుగుపొరుగు వాళ్ళకి నా మీద సానుభూతి ఉన్నా ఆయనకు భయపడతారు. కనుక నా వైపు సాక్ష్యం చెప్పటానికి ఎవరూ రారు...'' అంది శాంతి.


ఆనందరావు ఒక నిముషం ఆలోచించాడు. ''ఓకే, అదలా ఉంచండి... మిమ్మల్ని ఎలాంటి బాధలు పెట్టాడో వివరంగా చెప్పండి...'' అన్నాడు ఆనందరావు.

''ఆయనకు జీతం ఎంతొస్తుందో నాకు తెలియదు. నా చేతికి ఎప్పుడూ డబ్బు ఇవ్వడు. రోజూ పొద్దున్నే సైకిలుమీద వెళ్ళి ఆరోజుకు చాలీచాలకుండా సరుకులు తెస్తాడు. వండినదంతా సుష్టుగా తినేసి వెళ్ళిపోతాడు. నేను తిన్నదీ లేనిదీ పట్టించుకోడు. రోజూ రాత్రి తప్పనిసరిగా తాగేసి వస్తాడు. ఆ వాసన నాకు పడదు. తాగినప్పుడు రాక్షసుడై పోతాడు. మాటకు ఎదురు చెబితే రెచ్చిపోతాడు. చెంపల మీద ఛెళ్ళున కొడతాడు. వంగదీసి గుద్దుతాడు. కాలితో కడుపులో తంతాడు''

అంటూ ఏడ్చింది మళ్ళీ.

ఆమె ఉద్వేగం తగ్గే దాకా ఒక నిముషం ఆగాడు ఆనందరావు. ఆమె కన్నీళ్ళు తుడుచుకున్నాక అడిగాడు.

''పెళ్ళయి ఏడాది అయింది. అప్పటి నుంచీ ఇంతే... మీరు మగవాళ్ళు. పరాయి మగాడితో సిగ్గు విడిచి చెప్పుకోలేని విషయాలు ఇంకా చాలా ఉన్నాయండీ'' అంది శాంతి



''ఎన్నాళ్ళనుంచీ జరుగుతోంది ఇలాగ?''

''పెళ్ళయి ఏడాది అయ్యింది. అప్పటినుంచీ ఇంతే... మీరు మగవాళ్ళు. పరాయి మగవాడితో సిగ్గు విడిచి చెప్పుకోలేనివిషయాలు ఇంకా చాలా ఉన్నాయండీ...'' అంది శాంతి.

''చూడండి. మామూలుగా అయితే ఆలుమగల ఆంతరంగిక విషయాలు నాకు చెప్పటం అనవసరమే. కానీ ఇప్పుడు మనం ఒక కేసు బిల్డప్ చేస్తున్నాం. ప్రతి పాయింటూ రేపు కోర్టులో విచారణకు వస్తుంది. ఇప్పుడు మనం చెప్పినవన్నీ రేపు అతను కాదంటాడు... అలాంటప్పుడు ప్రతిదీ ముఖ్యమైనదే అవుతుంది. మీరొక క్లయింట్. నేనొక అడ్వకేటు. మీ తరఫున నేను వాదించాలి. అందుచేత నాదగ్గర మీరేమీ దాచకూడ

దు... సిగ్గు పడితే లాభం లేదు... ఇంకా ఏం చేసే వాడో చెప్పండి...''

''నేను తిన్నా తినకపోయినా ఆయనకు అక్కర్లేదు. ఆయన తాగేసి తినేస్తే చాలు. తాగుడు వాసన నాకు సరిపడదు. అయినా సరే, ఆ సమయంలో తనతో పడుకోమంటాడు అదీ.. చాలా రాక్షసంగా ప్రవర్తిస్తాడు. బట్టలన్నీ విప్పదీయించి నన్ను నగ్నంగా నిలబెడతాడు. వొంగోమంటాడు వెనకనుంచీ... పశువులాగా... అభ్యంతరం చెబితే క్రూరంగా ... కాలుతున్న సిగరెట్టు నా తొడలమీదా, రొమ్ములమీదా కాలుస్తాడండీ. గాట్లు



పడేటట్లు కొరుకుతాడు. అందుకే ఆయనతో సెక్స్ అంటే నాకు భయం పట్టుకుంది...'' అని చెప్పటం ఆపింది శాంతి.

''కొంతమంది శాడిస్టులుంటారు. వాళ్ళదంతా పైశాచిక ప్రవృత్తి. ఇప్పుడు వంటి మీద అలాంటి గాయాలున్నాయా?'' అని అడిగాడు ఆనందరావు.

ఉన్నాయన్నట్లు తలూపింది శాంతి.

''మీరు విడాకుల కోసం కోర్టులో కేసు వేశాక అక్కడ ప్రతిదీ వివరంగా సాక్ష్యాధారాలతో చూపించాలి. తప్పదు. సాక్ష్యం చెప్పటానికి మీ వైపున ఎవరూ రారని అంటున్నారు. ఎవరూ రాకపోయినా ఫర్వాలేదు. మీ వంటి మీది గాయాలను ఫోటోలు తీసి ఆ ఫోటోలను కోర్టులో ప్రొడ్యూస్ చేస్తే సరిపోతుంది'' అన్నాడు ఆనందరావు.

''ఛీ, అవన్నీ ఫోటోలు తీస్తారా?'' అంది శాంతి ఆశ్చర్యంగా.

''అందుకే మొదటిరోజు మీరు వచ్చినప్పుడు, ఏదోవిధంగా సర్దుబాటు చేసుకోమని చెప్పింది. నాలుగుగోడల మధ్యా ఉన్నంతసేపే ఇంటిగుట్టు. గడప దాటి బయటికొచ్చాక, ఆడదానికీ, మగవాడికీ ఇద్దరికీ పరువు పోతుంది. అయితే ఇక్కడ పరువుకన్నా ప్రాణం ముఖ్యం. కనుక ఈ కేసులూ, కోర్టులూ, సాక్ష్యాలూ, వాదప్రతివాదాలూ ఇవన్నీ

ఆమె కూడా మూడ్ మార్చుకుని చీరపైకి ఎత్తింది.''ఇంకా కొంచెం ఇంకా జస్ట్ లిటిల్... అప్... కాలు కొంచెం ఎడంగా జరుపు ...''అంటూ పొజిషన్ చూసుకుని క్లిక్ మనిపించాడు. ఫ్లాష్ వెలిగి ఆరిపోయింది.

తప్పదు మరి...'' అంటూ ఫోటోలు తీయించుకోవటానికి శాంతిని ఒప్పించాడు ఆనందరావు.

ఆనందరావు ఇంట్లోనే కెమెరా ఉంది. ఫోటోలు తీయటం అతని హాబీ కూడా.

అంతా రెడీ చేశాక, ఆమె మళ్ళీ సిగ్గు పడింది. ''అబ్బ, వద్దండీ'' అంది.

''ఇది సిగ్గుపడాల్సిన విషయం కాదు. బాధపడాల్సిన విషయం... బాధను ఎదుర్కోవటానికి, ఈ మార్గాన వెళ్ళక తప్పదు అన్నాడు ఆనందరావు, గది తలుపులూ కిటికీలు మూసేస్తూ.

ఆమెను గోడ దగ్గర నుంచోబెట్టి, అతను డిస్టెన్స్ సరి చూసుకుని, కెమెరా నుంచి చూస్తూ, చీరపైకి ఎత్తమన్నాడు. శాంతి మోకాళ్ళపై దాకా చీర ఎత్తి మళ్ళీ దించేసుకుని ముందుకు వంగి సిగ్గు పడింది.

''శాంతీ, నువ్వు మరీ చిన్నపిల్లలా చేయకు. ఒకసారి చెబితే అర్థం చేసుకో'' అన్నాడు కొంచెం సీరియస్‌గా.

ఆమె కూడా మూడ్ మార్చుకుని చీరపైకి ఎత్తింది. ''ఇంకా కొంచెం... ఇంకా... జస్ట్ ఏ లిటిల్.. అప్... కాలు కొంచెం ఎడంగా జరుపు...'' అంటూ పొజిషన్ చూసుకుని క్లిక్‌మనిపించాడు. ఫ్లాష్ వెలిగి ఆరిపోయింది.

రెండుమూడు యాంగిల్స్‌లో తొడలమీది గాయాల్ని ఫోటోలు తీశాక, ఇంకా ఎక్కడెక్కడున్నాయని అడిగాడు. శాంతి తలొంచుకునే రొమ్ములవంక చూపించింది.

''కమాన్.. అక్కడారెండు షాట్స్... తీయనీ.'' అన్నాడు కెమెరాను ఎడ్జస్ట్ చేసుకుంటూ

ఆమె పైట కొంగు తొలగించి, రవిక, పైటంచును కొంచెంగా కిందికి లాగింది.

''లాభం లేదు శాంతీ, రొమ్ములమీద పంటితో కొరికిన గుర్తులు ఫోటోలు స్పష్టంగా కనపడాలి. క్లోజప్‌లో తీయాలి.. ప్లీజ్ తీసెయ్...'' అన్నాడు ఆనందరావు.


అందుకూ ఆమె ఇష్టపడ లేదు. సిగ్గుతో కుచించుకుపోయింది. ''స్త్రీకి సిగ్గు సింగారమే కానీ, అన్ని వేళలా కాదు. నువ్వు విప్పకపోతే, నేనే వచ్చి విప్పాల్సి ఉంటుంది..'' అన్నాడు.

శాంతి తలొంచుకుని గోడవైపు తిరిగి రవిక విప్పేసింది. నెమ్మదిగా మళ్ళీ ముందుకు తిరిగింది. ఆనందరావు రొమ్ముమీద పంటిగాట్లు ఫోటోలో స్పష్టంగా కనిపించేంత దగ్గరగా వచ్చి మూడు యాంగిల్స్‌లో తీశాడు.

''సారీ శాంతీ, మిమ్మల్ని ఇబ్బంది పెట్టటం నా ఉద్దేశం కాదు. కానీ తప్పలేదు మరి...''

''తప్పు లేదులెండి...'' అందామె.

''ఆమాత్రం అర్థం చేసుకుంటే చాలు....'' అన్నాడు తృప్తిగా.




తొమ్మిదింటి దాకా ఆమె అక్కడే ఉండిపోయింది. ఆమెకు ఇంటికి వెళ్ళటం ఇష్టం లేదు. ఆ నరకకూపంలో మళ్ళా కాలు పెట్టలేనంది. బంధువులింటికే వెళ్తానంది. తెల్సిన వాళ్ళింట్లో ఎక్కడున్నా మొగుడొచ్చి తన్ని లాక్కుపోతాడని ఆమెకు తెల్సు.

"మా ఇంట్లోనే ఉండొచ్చు. అయితే మరి మా ఆవిడ లేదు. నేనే వంట చేసుకుంటున్నాను. నా చేతివంట తింటాను అంటే నాకేం అభ్యంతరం లేదు" అన్నాడు ఆనందరావు.

మొహమాటపడుతూనే అక్కడ ఉండిపోయింది శాంతి. బాత్ రూం చూపించాడు. ఆమె స్నానం చేసి వచ్చింది. అల్మారాలోనుంచి కల్పన చీరల్లో ఒకటి తీసి కట్టుకుంది.

ఆనందరావు నవ్వాడు. "నీకూ ఈ ముదురు రంగు చీరే నచ్చిందా? యాభైఏళ్ళు దాటిన వాళ్ళు ఈ ముదురు రంగు చీరలు కట్టుకుంటారు. వాళ్ళకవి హుందాతనాన్ని ఇస్తయ్. నీకు ఇప్పుడేమంత వయస్సు మీరిపోయిందని ఆ ముదురు రంగు చీర ఎన్నుకున్నావ్? పాతికేళ్ళనుంచీ యాభైఏళ్ళ మధ్య వయస్సులో ఉన్న వాళ్ళకి లైట్ కలర్సే బావుంటాయి. అందులోనూ నువ్వు తెల్లచీరలో బావుంటావు" అంటూ ఎదురుగా కూర్చుని ఆమె చేత ఆ చీర విప్పదీయించి తెల్ల చీర కట్టించాడు.

భోజనాల దగ్గర తన చేతి వంటకాల మీద తనే జోక్స్ వేస్తూ ఆమెను నవ్వించాడు. రెండుమూడు గంటల్లోనే ఆమె బెరుకు, సిగ్గు తగ్గిపోయి, ఆనందరావు మీద సదభిప్రాయం ఏర్పడింది. శాంతి కూడా మాటలు కలిపి, జోక్స్ వేసింది.

ఒకప్పుడు తాను కలలుగన్న కాపురం ఇలాంటిదేననిపించింది ఆమెకు. అర్థం చేసుకుని, అన్యోన్యంగా ఉండే మొగుడు కావాలనుకుంటే ఒక యముడు దొరికాడని నిట్టూర్చింది.

బెడ్‌రూంలో డబుల్‌కాట్ ఒకటే ఉంది. "మాది కొత్త కాపురం. అంచేత అన్నీ ఇద్దరికి సరిపడేటట్లుగానే ఉన్నాయి... ఇవాల్టికి ఎడ్జస్ట్ అయిపోదాం. మధ్యలో అడ్డంగా దిండు నిలబెట్టేస్తాను. ఓకే" అంటూ నిలబడని దిండును నిలబెట్టేందుకు అవస్థ పడుతుంటే, శాంతి ఆ దిండును లాగేసుకుంది.

ఆనందరావుకు చప్పున ఏదో గుర్తొచ్చింది. లేచి వెళ్ళి ఆయింట్‌మెంట్ తెచ్చాడు.

"నీ గాయాలకు ఈ ఆయింట్‌మెంట్ రాయనీ. లేకపోతే సెప్టిక్ అవుతుంది" అన్నాడు ఆనందరావు.

"ఇప్పుడొద్దు, నేను తరువాత రాసుకుంటాను' అంది శాంతి.

"ఇందాక నేను లాయర్ని నీవు క్లయింట్‌వి, ఇప్పుడు నేను డాక్టర్ని, నీవు పేషెంట్‌వి... డాక్టరు దగ్గర కూడా ఏమీ దాచకూడదు, కమాన్" అంటూ ఆమె మీదకు వంగాడు.

శాంతి ఎంత అభ్యంతరం చెబుతున్నా ఆనందరావు వినలేదు. "భలేదానివే, పంటితో కొరికినా సెప్టిక్ అవుతుంది తెల్సా?" అంటూనే అడ్డుపెట్టుకున్న ఆమె చేతుల్ని తొలగించి, రవికనూ విప్పేశాడు.

గాట్లమీద ఆయింట్‌మెంటు రాసి అరచేతిలో నిమిరాడు. అతని మృదువైన స్పర్శకు ఆమె ఒడలెల్ల ఝల్లుమంది. అతను నిమురుతున్న కొద్దీ శృతి చేసిన వీణను ఎవరో గొప్ప విద్వాంసుడు ఎంతో నైపుణ్యంతో మీటుతున్నట్లుగా ఉంది. పరువాల రాగాలు అలవోకగా పలికినయి. అతని చేతులు ఆమె మృదు వక్షోజాలను మృదువుగా సవరించి, అతిసుందరమూ, కోమలమూ అయిన అవయవాల మీద నుంచి నెమ్మదిగా కిందికి జారుతూ ఉంటే. ఆమె శరీరంలోని శిఖరాలూ, లోయలూ, ఎత్తులూ, పల్లాలూ అన్నీ పులకాంకితాలు అయినాయి.

గరం మసాలా

## హిందీతారల కొత్త ఫ్యాషన్

ఆధునికత చోటు చేసుకున్న కొద్దీ నైతిక విలువలు మారిపోతున్నాయి. ఒకప్పుడు దొంగచాటుగా జరిగే పనులన్నీ ఇప్పుడు బాహాటంగానే జరుగుతున్నాయి. కొన్నిచోట్ల పూర్వం చెప్పకోడానికే సిగ్గుపడే పనులు ఫ్యాషన్ అయి పోవడమే కాదు స్టేటస్ సింబల్‌గా మారుతున్నాయి. సినీరంగంలో ముఖ్యంగా హిందీ సినిమా రంగంలో స్మగ్లర్స్‌గా పేరుమోసిన వ్యక్తులతో స్నేహంచేయడం ఓ ఫ్యాషన్‌గా, స్టేటస్ సింబల్‌గా మారింది. స్మగ్లర్స్‌తో తమ పరిచయాలను నటీనటులు బాహాటంగానే వెల్లడిస్తున్నారు. హిందీ నటీనటులలో చాలామందికి ప్రముఖ స్మగ్లర్ దావూద్ ఇబ్రహీంతో సంబంధా



లున్నాయి. అలాగే హాజీ మస్తాన్ కూడా. స్మగ్లర్లు ప్రస్తుతం సినిమాలకు పెట్టుబడి పెడుతున్నారు ప్రిమైర్స్‌కి డబ్బు ఖర్చుచేస్తున్నారు ప్రముఖ నటులతో విదేశాలలో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. దావూద్ ఇబ్రహీంతో మిథున్ చక్రవర్తి చాలా సన్నిహితంగా వుంటాడు. సినీ నటుల్లో మిథున్ ఒక్కడికే దావూద్ ఇబ్రహిం ఇంట్లో స్త్రీల గదుల్లోకి కూడా వెళ్ళేంత చనువు వుంది. మిగిలిన వాళ్లందరూ డ్రాయింగ్ రూమ్ వరకే పరిమితం. దావూద్ మిథున్‌ను తనతో సమానంగా గౌరవిస్తాడట. దావూద్ నమ్మకాన్ని మిథున్ ఎప్పుడూ వమ్ముచేయక పోవడమే అందుకు కారణం.

ఎస్

గరంమసాలా

## స్మగ్లర్‌తో మందాకిని ప్రేమాయణం



ప్రముఖ స్మగ్లర్ దావూద్ ఇబ్రహీం తన స్నేహితులు, హితుల పట్ల చాలా ఉదారంగా వుంటాడట. దుబాయ్‌లో తను ఏర్పాటుచేసే ప్రదర్శనల్లో పాల్గొనే నటీ నటులకి కోరినవన్నీ కొని ఇచ్చి పంపిస్తాడు. సోనమ్ తరచూ దావూద్ ప్రదర్శనల్లో పాల్గొం టుంది.

ఆమె వెళ్ళినప్పుడల్లా ఎలక్ట్రానిక్ వస్తువులు నగలు, దుస్తులు, పరిమళ ద్రవ్యాలు ఇలా కోరిన వన్నీ సూట్‌కేసుల నిండా తెచ్చుకుంటుంది. ఇక మందాకినీకి దావూద్ ఇబ్రహీంకి మధ్య లవ్ అఫై ర్ వుందని సినిమా పత్రికలుగాక మామూలు పత్రి కలు కూడా ఒకప్పుడు ఊదరగొట్టేశాయి. ఆ... అదంతా పుకారు. దావూద్ మందాకినిని షార్జా క్రికెట్ మొదటి రోజున ఒకేసారి కలిశాడంతే! ఇద్దరూ దగ్గిరదగ్గిర కూర్చోవడం చూసిన జనాలు కథలు ప్రచారం చేశారు. పెళ్ళాడటం సంగతి అటుంచి అసలు మందాకిని మీద అతనికసలు మనసేలేదు దావూద్ ప్రదర్శనలకుకూడా ఆమెని ఎప్పుడూ పిలవలేదు అంటూ కొట్టి పారేశారు దావూద్ వర్గం వారు. ముజ్జార్ ఖాన్ తన 'గేంగ్' సినిమాను దావూద్ ఇబ్రహీం జీవితకథ ఆధారం గానే తీస్తున్నారట.

ఎస్

జన్మజన్మాంతరాల అనుబంధమేదో ఇవాల్టికి ఇద్దర్నీ ఇక్కడ జత కూర్చిందన్న భావం ఆమెకు కలిగింది. ఎన్నడెరుగని పారవశ్యంతో అతని హృదయానికి హత్తుకుంది. అంతులేని ఆనందంతో నిండిపోయిన గుండెలు కడలితరంగాల్లా ఉప్పొంగినయి. నిలువెల్ల నరాల్లో హోయి, పొంగిపొరలుతుండగా ఆ అద్భుత మైన క్షణాల్లో ఆమె తనువు సుఖాలమీద తేలిపోయింది.

ఆమె స్త్రీత్వం ఇన్నాళ్ళకి సార్థకమైంది. ఎన్నేళ్ళుగానో ఎదురుచూస్తున్న అద్భుతమైన జీవితానందం ఆ రాత్రికి ఆమెకు లభించింది. ఆ ఆనందాన్ని మళ్ళీ ఎవరు తననుంచి దూరంగా లాక్కుపోతారో అన్నట్లు అతన్ని ఆమె గాఢంగా కౌగలించుకునే పడుకుంది తెల్లవార్లూ.

అలసిసొలసి నిద్రపోయిన వాళ్ళకు తెల్లారకముం దే మళ్ళా మెలుకువ వచ్చింది. అప్పుడు చూసుకుంటే ఆమె గుండెల మధ్య అతను తల పెట్టుకుని ఉన్నాడు.

"ఏమిటిది?" అని అడిగింది శాంతి ప్రేమగా, తృప్తిగా అతని తల నిమురుతూ.

"తలగడా కనిపించ లేదు.. అందుకని మెత్తగా ఉంటుందని..." అన్నాడు.

రెండు చేతులతోనూ అతని మొహాన్ని పైకి లాక్కుని చిన్నగా ముద్దెట్టుకుని నవ్వుతూ అడిగింది.

"రాత్రి ఏమన్నారు? మీరు లాయరూ నేనూ క్లయింటూనూ? మీరు డాక్టరూ, నేను పేషెంటు నా? ఇప్పుడేమంటారు?"

"ఇంకా చెప్పాల్సిన పనేముంది? నువ్వు స్త్రీవి, నేను పురుషుడను..." అంటూ ఆమె మీదకు వాలిపోయాడు.

ఆ రోజునుంచీ ఆ నాలుగుగోడల మధ్య ప్రేమకూ, సుఖానికీ నిర్వచనాలు ఏమిటో తెల్సుకుంది. భర్త ఇంటికీ ఈ ఇంటికీ పోల్చి చూసుకుంటే, నరకానికీ, స్వర్గానికీ ఉన్న తేడా ఏమిటో కూడా తెల్సుకుంది.

భర్త నుంచి విడాకులు కోరుతూ శాంతి కోర్టులో కేసు దాఖలు చేసింది. అతనికి నోటీసులు వెళ్ళినయ్.

కల్పన ఆనందరావుకి ఉత్తరాలు రాస్తూనే ఉంది స్లీప్ లెస్ నైట్స్ గురించి గుర్తు చేస్తూ. ఆనందరావు జవాబు రాశాడు. ఆమె చెప్పినట్లుగానే కేసును వదల కుండా పట్టుకున్నానని రాశాడు. 'ఆమెను వదలమోకండి' అని వెంటనే మళ్లీ రాసింది కల్పన. 'అబ్బే ఇంత దూరం వచ్చాక, ఇంక వదిలే సమస్య లేదు' అని తిరుగు టపాలో రిప్లయి ఇచ్చాడు ఆనందరావు.

ఒకరోజు ఆనందరావు గాఢపరిష్వంగ్వంలో ఉండి, శాంతి అడిగింది.

"ఈ కౌగిలి పాది కాదనుకుంటాను..."

"కౌగిలి పేరుకు పెళ్ళానిదే అయినా అదెప్పుడూ ప్రియురాలి ప్రిరాగెటివ్" అన్నాడు ఆనందరావు.

"రేపు మీ భార్య వస్తే ఏం చెబుతారు? నన్ను పంపించేస్తారా?" అని అడిగింది శాంతి. అది అసంభవం అన్నాడు ఆనందరావు.

నెల రోజుల తరువాత కల్పన మొగుడి దగ్గరకి వచ్చింది. వ్యవహారం అంతా అర్థం చేసుకుంది. 'ఏమిటిది?' అని అడిగితే సర్దుకపొమ్మన్నాడు.

"సర్దుకుపోవడానికి నాకేం ఖర్మ" అంటూ దూరపుచుట్టం లీడింగ్ లాయరు శివరామకృష్ణయ్య దగ్గరకెళ్ళింది— భర్తకు విడాకులు ఇవ్వటానికి. శివరామకృష్ణయ్య సంగతి తెలియనిదేముంది?

